RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## రైతులపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు



2లో

## పిజి వైద్య విద్యలో స్థానిక కోటా రద్దు

ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉండాల్సిందే

స్థానికత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం వ్యాఖ్య

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :135 | జనవరి 30 గురువారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# మహాకుంభ్‌లో విషాదం 30 మంది మృతి

2లో

- తొక్కిసలాట ఘటనపై జ్యుడిషియల్ విచారణ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన

కుంభమేళాలో తొక్కిసలాట: భారత్ ఉక్కిరిబిక్కిరైన ఘటనలు ఇవి..! కోట్ల మంది హాజరయ్యే కుంభమేళా ఆధ్యాత్మిక వేడుక అత్యంత సున్నితమైంది. ఇక్కడ నిర్వహణలో ఏ ఒక్క తప్పు జరిగినా.. వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. గతంలోను ఇలాంటి ఘటనలు చోటుచేసుకొన్నాయి.

కుంభమేళా లో 30 మంది తొక్కిసలాట మృతులు అధికారికంగా ప్రకటించిన యూపి ప్రభుత్వం లక్నో: ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మహాకుంభ్ డీఐజీ వైభవ్‌కృష్ణ తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలను డీఐజీ మీడియాకు వెల్లడించారు. అర్ధరాత్రి 1-2 గంటల మధ్య ఒకట్రెండు చోట్ల తొక్కిసలాట జరిగిందని.. బారికేడ్లు ధ్వంసం కావడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతుల్లో 25 మంది ఆచూకీ గుర్తించామని.. మరో ఐదుగురిని గుర్తించాల్సి ఉందన్నారు. తొక్కిసలాట ఘటనలో 60 మంది గాయపడ్డారని డీఐజీ చెప్పారు. ఇవాళ కుంభమేళాకు వీవీపీలను ఎవరినీ అనుమతించలేదని వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రస్తుతం సాధారణ పరిస్థితి నెలకొందని.. వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్ 1920ను సంప్రదించాలని డీఐజీ సూచించారు.



- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- పర్యాటకులను ఆకట్టుకునేలా
- సమ్మక్క-సారలమ్మ జాతర
- జాతరచుట్టూ ఉన్న పర్యాటక ప్రాంతాలతో సర్క్యూట్
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

కొత్త టూరిజం పాలసీని ఫిబ్రవరి 10లోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించేలా అత్యుత్తమ పాలసీ తయారు చేయాలని సీఎం చెప్పారు. ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

హైదరాబాద్:,మనసాక్షి: పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా

మిగతా 2లో



2లో

## ఢిల్లీ ఎన్నికల కోసం

### కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా
- 25లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా

## ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు

- 8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు
- దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు
- తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు
- మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు
- కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



2లో

## పరువు హత్య కేసులో ఆరుగురు అరెస్ట్

- హత్యకు ఉపయోగించిన ఎర్టీగా కారు, ఒక కత్తి,5 సెల్ ఫోన్ లు స్వాధీనం
- ప్రేమ వివాహమె హత్యకు కారణం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

8లో



కుల దురహంకారంతో పథకం ప్రకారం వడ్లకొండ కృష్ణను హత్య చేసిన ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## పల్లెల్లో పంచాయతీ ఎన్నికల అలజడి

- గ్రామసభల్లో ఆందోళనలు :
- ఓ వైపు పరీక్షలు..
- మరో వైపు ఎండలు
- కొనసాగుతున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన

8లో



# పిజి వైద్య విద్యలో స్థానిక కోటా రద్దు

**న్యూఢిల్లీ:** వైద్యవిద్యలో నివాస ఆధారిత కోటాను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర కోటా కింద పీజీ సీట్ల కేటాయింపులో అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. ఈ మేరకు బుధవారం ముగ్గురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 'మనకు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉంది. దేశంలోని ఏ విద్యాసంస్థలోనైనా చదువుకునే హక్కును రాజ్యాంగం ప్రసాదించింది. మనమంతా భారత్ భూభాగంలో నివసిస్తున్నాం కాబట్టి ఏ ప్రావిన్స్, ఏ రాష్ట్ర నివాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఉద్యోగం, వ్యాపారం చేసుకోవడానికి దేశంలో ఎక్కడైనా ఉండే హక్కు ఉంది. అలాగే చదువుకునే హక్కు కూడా' అని ధర్మాసనం వెల్లడించింది. నిర్దిష్ట రాష్ట్రంలో నివసించేవారి విషయంలో రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని, అయితే అది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల వరకే అని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత ఉన్నతవిద్యా కోర్సుల విషయంలో నివాస ప్రాంతాన్ని

ప్రాతిపదికగా తీసుకుంటే.. ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే జారీ అయిన నివాస ఆధారిత రిజర్వేషన్లకు ఈ తీర్పు వర్తించదని పేర్కొంది. పీజీ మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత

రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హరియాణా కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే కేసు ప్రాముఖ్యత దృష్ట్యా దానిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది. ఈక్రమంలోనే తాజా తీర్పు వెలువడింది.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు




పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమిక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత

పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా

అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# తొక్కిసలాట ఘటనపై జ్యూడిషియల్ విచారణ



**ప్రయాగ్‌రాజ్:** మహాకుంభ్ మేళాలో మౌని అమావాస్య పవిత్ర స్నానాల సందర్భంగా తెల్లవారుజాము చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించినట్టు తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. తొక్కిసలాటలో 30 మంది మృతిచెందగా, 36 మంది గాయపడినట్టు యూపీ పోలీసలు అధికారికంగా ప్రకటించారు. మహాకుంభ్ తొక్కిసలాటపై న్యాయవిచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. 'ముగ్గురు సభ్యులతో జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తున్నాం. జస్టిస్ హర్ష్ కుమార్ సారథ్యంలో కమిషన్ దర్యాప్తు జరుపుతుంది. మాజీ డీజీ వీకే గుప్తా, రిటైర్డ్ ఐఏఎస్ డీకే సింగ్ సభ్యులుగా ఉంటారు' అని సీఎం తెలిపారు. సీఎం కంట్రోల్ రూమ్, చీఫ్ సెక్రటరీ కంట్రోల్ రూప్, డీజీపీ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తున్నామని, తీసుకోవాల్సిన చర్యలపై వరుస సమావేశాలు జరపడంతో పాటు సంబంధిత అధికారులకు అదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రధాన మంత్రి, హోం మంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రైల్వే మంత్రి, గవర్నర్, ఇతరుల నుంచి అవసరమైన మార్గదర్శకాలు తమకు అందినట్టు యోగి ఆదిత్యనాథ్ వివరించారు. ఘటనపై మహాకుంభ్‌నగర్ డీఐజీ వైభవ్ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, మహాకుంభ్ తొక్కిసలాటలో 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తెల్లవారుజామున 1-2 గంటల మధ్య ఈ ఘటన జరిగిందని తెలిపారు. మృతుల్లో 25 మంది గుర్తించామని, మరో ఐదుగురిని గుర్తించాల్సి ఉందని వివరించారు. మృతుల్లో ఇతర రాష్ట్రాలు వారు కూడా ఉన్నారని, నలుగురు కర్ణాటక, ఒకరు అస్సాం, ఒకరు గుజరాత్‌కు చెందిన వారున్నట్టు చెప్పారు. గాయపడిన 36 మంది స్థానిక మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నట్టు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం హెల్ప్‌లైన్ నెంబర్ 1920 అందుబాటులో ఉందని చెప్పారు.

అఖాడా ప్రాంతానికి భక్తులు పెద్దఎత్తున రావడం, కొందరు తమ వంతు

వచ్చేంతవరకూ వేచిచూసేందుకు అక్కడే పడుకోవడం, వారి మీద నుంచి భక్తులు పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగిందని వివరించారు.

# ఆన్‌లైన్ మోసాల గుట్టురట్టు

**హైదరాబాద్:** అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జూనైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు అధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు.

అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో..

ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

## ఢిల్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

న్యూఢిల్లీ: ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి. మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ

ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

## రైతులపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు

**హైదరాబాద్:** రైతులకు సంబంధించి బిఆర్ఎస్‌కు ఏనాడు చిత్తశుద్ధి లేదని, గతంలో వారు చేసిన రుణమాఫీ వ్యవహారమే ఇందుకు నిరదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇప్పుడు అది మరచి పోయి తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

భూమికి, విత్తనానికి మధ్య ఎలాంటి బంధం ఉందో.. రైతులతో కాంగ్రెస్ పార్టీకి అలాంటి బంధమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని కూడా ఏకకాలంలో చేయలేదని.. తద్వారా రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం పడిందన్నారు. గతంలో నాట్లు వేసే సమయం కాదు.. కోతల సమయానికి కూడా రైతుబంధు అందించలేదని విమర్శించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించినట్లు తుమ్మల చెప్పారు. 'పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ రైతులు పడిన ఇబ్బందులు గమనించాం. వారి కన్నీరు తుడవడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశాం. వరికి బోనస్.. మా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాం. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం. రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు

**చండీగఢ్,:** ఆమ్‌ఆద్మీ పార్టీ చీఫ్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. దిల్లీకి నీటి సరఫరాను అడ్డుకొనేందుకు హరియాణా పాలకులు యమునా నదిని విషపూరితం చేశారంటూ దిల్లీ ఎన్నికల వేళ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. దీంతో కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై హరియాణా ప్రభుత్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. యమునా నది నీటిని విషపూరితం చేసినట్లు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగానే చేసిన అసత్య వ్యాఖ్యలతో అక్కడి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 17న కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆ రోజు విచారణకు హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సోనిపట్‌లోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నోటీసులు జారీ చేసింది. కేజ్రీవాల్ తన ఆరోపణల వెనుక ఉన్న కారణాలను వివరించాలని, హరియాణా ప్రభుత్వం యమునా నది నీటిని విషపూరితం చేస్తుందన్న వాదనలను ధ్రువీకరిస్తూ నివేదిక ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. అంతకుముందు కేజ్రీవాల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమంటూ హరియాణా మంత్రి విపుల్ గోయల్ తీవ్రంగా స్పందించారు. 'కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హరియాణా, దిల్లీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేము ఊరికే విడిచిపెట్టం. దీనిపై తగిన చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ మాటలు అవాస్తవమని నిరూపిస్తాం' అని మండిపడ్డారు.

ఇదిలా ఉండగా.. దిల్లీ సరిహద్దుల్లో హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నదిలో నీటిని తాగారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్ని భయానికి గురిచేసేలా కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకర మన్నారు. తాను ఈరోజు యమునా నది వద్ద నీరు తాగినట్లు తెలిపారు. సీఎం నయాబ్ సింగ్ నీరు తాగినట్లు ఉన్న వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసిన కేజ్రీవాల్.. ఆ నీరు విషపూరితంగా ఉండటంతో నయాబ్ సింగ్ సైనీ నీటిని తాగినట్లు నటించి.. ఆ తర్వాత ఆ నదిలోనే ఉమ్మేశారని పేర్కొన్నారు. అమ్మోనియా కాలుష్యంతో యమునా నదిలో నీరు దిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని తాను చెబితే.. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని బెదిరించారన్నారు. తాము తాగలేని అదే విషపూరిత నీటిని దిల్లీ ప్రజలకు ఇవ్వాలని

వారు కోరుకుంటున్నారు.. ఎప్పటికీ అలా జరగనివ్వనని పేర్కొన్నారు.

## ప్రధాని తాగే నీళ్లల్లో విషం కలుపుతారా

**న్యూఢిల్లీ:** ప్రధాని తాగే నీళ్లలో హరియాణాలోని భాజపా ప్రభుత్వం విషం కలుపుతుందా..? అని మోడీ ప్రశ్నించారు యమునా నదిని ఉద్దేశపూర్వకంగా హరియాణా విషపూరితం చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎన్నికల వేళ.. ఈ వ్యాఖ్యలు ఆప్, హరియాణాలోని భాజపా ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమ్‌ఆద్మీపార్టీ పై ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. 'దిల్లీ మాజీ ముఖ్యమంత్రి హరియాణా ప్రజలపై అసహ్యకరమైన ఆరోపణలు చేశారు. ఓటమి భయంతో 'ఆపద' (ఆప్) నేతలు ఆందోళన చెందుతున్నారు. హరియాణా, దిల్లీలో నివసించే ప్రజలు ఒకరు కాదా..? హరియాణా ప్రజల బంధువులు దేశ రాజధానిలో లేరా..? తమ సొంత ప్రజలు తాగే నీటిని విషపూరితం చేస్తారా..? హరియాణా పంపుతున్న నీరు దిల్లీలో ప్రతిఒక్కరు వినియోగిస్తున్నారు. అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలను మోదీ (ఓనీటతి) తీవ్రంగా ఖండించారు. అలాగే దిల్లీలో కాంగ్రెస్, ఆప్ పాలనపై విమర్శలు చేశారు. 'ఆ రెండు పార్టీలు 25 సంవత్సరాలు దిల్లీని పాలించాయి. కానీ ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ట్రాఫిక్ జామ్స్, నీళ్లు నిలవడం, కాలుష్యం.. ప్రతి సమస్యా అలాగే ఉంది. మీ ఓటు మాత్రమే వీటి నుంచి విముక్తి కలిగించగలదు. 11 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలి. 25 సంవత్సరాల భవిష్యత్తు ప్రణాళికను వేయాలి. 25 సంవత్సరాలు ఆ రెండు పార్టీల పాలన చూశారు. ఇప్పుడు కమలానికి ఓ అవకాశం ఇవ్వండి' అని ఓటర్లను కోరారు.

# సంక్షేమ పథకాలకు గిరిజనేతరులను ఎంపిక చేయడం చట్ట విరుద్ధం

మంగపేట జనవరి 29, మన సాక్షి



ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా వంటి 4 పథకాల లబ్దిదారుల ఎంపికలో పేసా గ్రామసభలకు ముఖ్యంగా పేసా యాక్ట్ 1996, చట్టం మరియు నిబందనలు, ఎల్టిఆర్ చట్టం, నిబంధనలు పాటించకుండా, జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాదారణ గ్రామ సభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్టిఆర్ 1/59, 1/70, 1359, ఫస్లి చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాభితాలో చేర్చారు. ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధం అని. ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయి బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ఏటూరునాగరం, ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ ఆలం శ్రీను, పీరిల భాస్కర్, మరియు ములుగు డివిజన్ అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ, వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ .రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారు కూడా ఆదివాసీ సేన సంఘం తరుపున వేసిన గృహలక్ష్మి పథకం కేసు విషయంలో డబ్ల్యూపి29444 అఫ్ 2023, ద్వారా లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారా చేయాలని ఉత్తర్వులు కూడా ఇచ్చి ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనునది పేసా చట్టం మరియు నిబందనలు, భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్టిఆర్ 1/59, 1/70,1359 ఫాల్సి చట్టాలకు లోబడే జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను కూడా ఎంపిక చేసినారు. ఇలా అనర్హత గల గిరిజనేతరులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వమే అక్రమ వలసలను ప్రోత్సహించినట్లు అవతుంది అని ఆదివాసి సేన నాయకులూ ప్రభుత్వం మరియు అధికారుల తీరును తప్పుబట్టారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యాచరణ ఉండాలి అని అలా కాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమ%శీ%లో ఆదివాసి సేన ములుగు జిల్లా సంఘ నాయకులు మరియు మంగపేట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



మంగపేట జనవరి 29, మన సాక్షి

రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను మరియు వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో లలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోకిల మహేష్ తెలిపారు. గత 13, నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు. రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని కోకిల మహేష్, కోరారు. త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి, మంత్రి మండలికి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కోకిల మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, ఎనగందుల మొగిలి, పరకాల నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఏకు కార్తీక్, కోట ప్రమోద్ అన్వేష్, కోడపాక భాస్కర్, కోడపాక రవీందర్ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పైలట్ ప్రాజెక్ట్ విలేజ్ గా పోలేపల్లి గ్రామం



రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు జనవరి 29 మనసాక్షి:

ఆమనగల్లు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు విలేజ్ గా ఎంపిక చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గామల్ల జగన్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు.పోలేపల్లి గేట్ నుండి మంగళకుంట వరకు 3.20 కిలోమీటర్ల రోడ్డును సాంక్షన్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నాటి భగవాన్ రెడ్డి,కర్నాటి కృష్ణ రెడ్డి,కర్నాటి బుచ్చి రెడ్డి,జంగయ్య,జాగ్ రామ్,శేఖర్,గౌని శ్రీశైలం, విజయ్ రాథోడ్,కిషన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి,ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్,మండల అధ్యక్షుడు శ్రీకాంత్,సోషల్ మీడియా ఇంచార్జి మహేష్, కొండల్, జగన్,దేవులరవి, ప్రేమలత,యాదమ్మ, కృష్ణారెడ్డి, చిన్న జంగయ్య, జంగయ్య,ఈశ్వర్, శేఖర్ గౌడ్,అభిషేక్, ఈదమయ్యా, జక్కురామ్, కిషన్, దేవుల,పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

నారాయణపేట టౌన్, జనవరి 29 మనసాక్షి :-



నారాయణపేట జిల్లా కేంద్రంలో వచ్చే నెల 16న ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నటువంటి జాతీయస్థాయి కరాటే మరియు కుంఫు ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ ను బుధవారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ వివేకానంద పార్కులో నారాయణపేట జిల్లా కరాటే ఆర్గనైజేషన్ కమిటీ మాస్టర్స్ తో కలిసి కరాటే మాస్టర్ షిహాన్ సలాం బిన్ ఉమర్ ఆవిష్కరించారు. వచ్చేనెల 16 న డ్రాగన్ షోటోకన్ కరాటే స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో 24వ జాతీయస్థాయి కరాటే ఎటీలు నిర్వహిస్తున్నట్లు సలాంబిన్ కుమార్ తెలిపారు. ఈ కరాటే పోటీలకు దాదాపుగా 11 రాష్ట్రాల నుండి విద్యార్థులు మరియు మాస్టర్లు రానున్నారని,విశాఖపట్నం ,ఒడిస్సా ,కేరళ, చెన్నై, తెలంగాణ ,కర్ణాటక, మహారాష్ట్ర ,గోవా, హర్యానా, మధ్యప్రదేశ్ ,మీరట్ ,వివిధ ప్రాంతాల నుండి నుండి కరాటే పోటీలకు వస్తున్నారని కరాటే వ్యవస్థాపకుడు షిహాన్ సలాంబిన్ ఉమర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ షోటోకన్ కరాటే స్పోర్ట్స్ సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, వైస్ ప్రెసిడెంట్ కే. అంజన్ ప్రసాద్ చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్,టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, మరియు కరాటే మాస్టర్లు తిమ్మప్ప, నానకరామ్, అశోక్, తాయప్ప, అనిల్ ,ధర్మేంద్ర, జయశ్రీ నవీన్, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్. రాంబాబు



నారాయణపేట టౌన్, జనవరి 29 మనసాక్షి :-

అమృత్ సర్ లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్టపగలే నడిరోడ్డు మధ్య ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం అని అలాంటి దేశ రాజ్యాంగాన్ని రచించిన శ్రీ అంబేద్కర్ విగ్రహాన్ని జాతి వ్యతిరేక శక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అమృత్ సర్ లో జరిగిన సంఘటనను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం, బజరంగ్దళ్ ,విశ్వహిందూ పరిషత్, డాక్టర్లు మరియు హిందూ ఐక్యవేదిక కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ చౌక్ దగ్గర నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్, గౌరవ అధ్యక్షుడు క్యాతన్ రఘు, ఉపాధ్యక్షుడు కన్నా శివకుమార్, మదన్మోహన్ రెడ్డి, కమలాపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రపల్లె సంక్రాంతి,దీపోత్సవం పండుగ



రామసముద్రం,జనవరి 29,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మూగవాడి పంచాయతీ ఎర్రపల్లె గ్రామంలోబుదవారం జరిగిన సంక్రాంతి దీపోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వైసీపీ సీనియర్ నాయకులు అరికల జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఆయనకు తిమ్మారెడ్డి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దీపోత్సవంకు నాకు ఆహ్వానం పలికిన తిమ్మారెడ్డికి అభినందనలు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఎల్లప్పుడు అమ్మవారి ఆశీస్సులు ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నానన్నారు. ఈపండుగకార్యక్రమంలో పాల్గొన్నావారు జయరామిరెడ్డి, తిమ్మారెడ్డి, బుడ్డారెడ్డి, బసవరాజు, మక్తియర్ గొల్లపల్లె నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ లో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్

నాచారం,జనవరి29,మన సాక్షి:.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ 2025 బ్రోచర్ ను ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరై బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ కు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ నిర్వాహకుడు కొంపెల్లి నరేశ్ మాట్లాడుతూ ప్రతీ ఏటా నిర్వహించిన విధంగానే ఈ ఏడాది సైతం కేసీఆర్ జన్మదినమైన ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10,000 నగదు బహుమతి అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కోతి విజయ్, నవీన్గౌడ్, మంతెన మధు, పవనకుమార్, అర్జున్, రాజేశ్, సందీప్, భరత్, సురేశ్, మల్లేశ్, పృథ్వీ, బస్వరాజ్, యశ్వంత్, దామోదర్, ప్రభాకర్, మహేశ్, సురేందర్, ప్రశబుూంత్, కమలాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు బిఎస్పీ ద్వారానే వాటా సాధ్యం

## బహుజన్ సమాజ్ పార్టీలు 10 కుటుంబాలు చేరిక

## బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్.



వెంకటాపురం, జనవరి 29, ( మన సాక్షి):

వెంకటాపురం మండల పరిధిలో గల ఆలుబాక గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశం భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి తడికల శివకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఆలుబాక గ్రామానికి చెందిన 10 కుటుంబాలను శివకుమార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయన్నారు. ఆలుబాక గ్రామ ప్రజలు జ్ఞానం వైపు అడుగులు వేయడం మొదలైందని కొనియాడారు. పది కుటుంబాలు పార్టీలో చేరటం శుభ పరిణామం సంతోషదాయకమని ఆ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు. వెంకటాపురం మండలంలో బహుజన ఉద్యమాన్ని విస్తృత పరిచేందుకు మీ చేరిక ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ అధికారం లో జనాభాకు తగిన వాటా బీఎస్పీ ద్వారానే సాధ్యం అని పేర్కొన్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు స్వయంపాలన పై పూర్తి ఆధిపత్యం బీఎస్పీ కల్పిస్తుందని తెలిపారు. అనంతరం వెంకటాపురం మండల అధ్యక్షుడిగా సొల్లేటి గణేష్ ను ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియామక పత్రాన్ని అందించి అభినందించారు. వెంకటాపురం మండలం ఉపాధ్యక్షునిగా కంతి నేత్ర నంద్, మండల ప్రధాన కార్యదర్శిగా శువ్వ వెంకటేశ్వర్లు లకు బాధ్యతలు అప్పగించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం బీఎస్పీ పార్టీలో చేరిన నాయకులు గుర్రం రంగనాథ్, అడబాల నాగరాజు, ఎక్కెల వెంకటేష్, గంగిబోయిన రామచంద్ర, ప్రసాద్, కంతి రాజ్ కుమార్, సబ్కా సంపత్, గుర్రం శ్రీకృష్ణ, సున్నం విజయ్, మడి ప్రసాద్, సున్నం సాయి, రచ్చ పోషాలు,లకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఎస్పి భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జనగం కేశవరావు. చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బూత్ కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు



ఖమ్మం బ్యూరో, జనవరి 29 మన సాక్షి:

ఖమ్మం పట్టణం లోని 22వ డివిజన్లో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బండ్ల మాధురి రీగన్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షతన స్థానిక 1 టౌన్ స్తంభాన్ని నగర్ ఏరియా నందుగల బూత్ నంబర్ 264 , 265 , 322 లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీ మూర్తులకు , బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన అంగన్వాడి కేంద్రాలను సందర్శించడం జరిగింది. పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం , మౌలిక వసతుల గురించి అక్కడ ఉన్న టీచర్స్ను, ఆయా లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా , మంద సరస్వతి , బోయినపల్లి చంద్రశేఖర్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , పిల్లలమర్రి వెంకట్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , దీకొండ శ్యామ్ , ఉరకొండ ఖాదర్ , గోలీ ఫణి కుమారి , గోలీ వెంకటేశ్వర్లు , కందిమల్ల రామారావు పాల్గొనడం జరిగింది.

# ముఠా మేస్త్రిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లి,జనవరి 29,మన సాక్షి:

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బడవతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడి చెట్టుతండాకు చెందిన ముఠా మేస్త్రి ధరవతు లక్ష్మ నాయక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి కృష్ణ జిల్లా పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం సన్నిధానంలో సన్మానించిన మాజీ జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావతు నవీన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోతు లక్ష్మి భరత్ నాయక్, గ్రామ నాయకులు శౌరి నాయక్ నరసింహ, రవి,నాయక్ బాల్య,రమేష్, ఉమ్ల, బోడక తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రభుత్వం

నల్లగొండ, జనవరి 29, మన సాక్షి:



దేశంలో ఉన్నత విద్యను వ్యాపారం చేసి పేదవాడికి అందని ద్రాక్ష లాగా మారుస్తుందని యూనివర్సిటీల కన్వీనర్ రెహమాన్ విమర్శించారు. బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ కమిటీని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయకుండా, యూనివర్సిటీలలో ప్రొఫెసర్సు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, యూనివర్సిటీలో నిర్వీర్యం చేసి, ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకొస్తున్నారని, దాని ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అవుతుందని వాపోయారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బరికల వెంకటేష్ మాట్లాడుతూ ప్రవేట్ యూనివర్సిటీలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో మతాన్ని చొప్పించడం సరైనది కాదని, విద్యను వ్యాపారికరణ, కాషాయకరణ చేయాలని చూస్తే, విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ప్రశ్నించేటటువంటి ప్రొఫెసర్లు, విద్యార్థులపై కేసులు నమోచేసి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మాట్లాడే స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని, అలాంటి యూనివర్సిటీలను తమ గుప్పిట్లోకి తీసుకొని బిజెపి పార్టీ పెత్తనం చెలాయించాలని చూస్తుందని విమర్శించారు. యూనివర్సిటీ కన్వీనర్ కమిటీ వేయడం జరిగింది. కన్వీనర్ గా రేవెల్లి స్వామి, కో కన్వీనర్ గా రాగం పవన్, ఎర్ర ప్రభాసు, ఎం వెంకటేష్, విద్యార్థులు కోటేసు గురుత్వ నాయక్, శ్రీనివాసు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, కోశాధికారి గాదెపాక సూర్యతేజ, తదితరులు ఉన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



నాచారం, జనవరి29, మన సాక్షి:

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు జయంతి రోజైన ఫిబ్రవరి 15ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని ఓయూజేఏసీ చైర్మెన్, గిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ డిమాండ్ చేశారు. దేశంలో బంజారాలు 15 కోట్ల మంది ఉన్నారని చెప్పారు. వారి దైవం, గొప్ప సంఘ సంస్కర్త అయిన సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుగా ప్రకటించి, బంజారాల ఆకాంక్షలను గౌరవించాలని కోరారు. బంజారాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 12న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా వాల్ పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరాటే రాజునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. దేశంలో 15 కోట్ల బంజారా బిడ్డలు మాట్లాడే భాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, బీసీ కమిషన్ల మాదిరిగా రాష్ట్రంలో బంజారా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం, తిరుపతిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం పరిధిలోని హథీరాం బాపు ఆస్తులు కాపాడటంతో పాటు టీటీడీ బోర్డులో బంజారాలకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ఇందల్ రాథోడ్, వెంకట్ బంజార, లోకేశ్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, రమేశ్ నాయక్, శ్రీనివాస నాయక్, రవీందర్ నాయక్, సుధీర్ నాయక్, మహేశ్ నాయక్, నరేశ్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూగవాడి ఎర్రపల్లిలో పశువుల పండుగ



రామసముద్రం, జనవరి 29, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మూగవాడి ఎర్రపల్లి గ్రామంలో బుధవారం పశువుల పండుగలో భాగంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో దీపాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్, రాటకొండ మధుబాబు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు. వీరికి టిడిపి నాయకులు శివా రెడ్డి, మాజీ టిడిపి మండల అధ్యక్షులు కృష్ణంరాజు, విశ్వనాధ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మరియు మహిళలు భక్తి శ్రద్దలతో, ఉపవాస దీక్షలతో గ్రామ దేవతలకు దీపాలు చెల్లించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పశువుల పండుగ సందర్భంగా బంధువులరాకతో గ్రామంలో సందడి వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఆనంద గౌడ్, రెడ్డెప్పరెడ్డి, బాబుసాబ్, అమరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ

### రాష్ట్ర భూసేకరణ ఆర్.ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

సూర్యాపేట, జనవరి 29, మన సాక్షి:




జిల్లాలోని నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రేవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరము లో ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నాలుగు ఎత్తిపోతల పథకాలైన, బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ పాలకీడు మండలం, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చింతలపాలెం మండలం, రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోదాడ మండలం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అనంతగిరి మండలం చెందిన నాలుగు ఎత్తిపోతల పథకాలు జిల్లాకు మంజూరు అయ్యాయని, వీటి ఏర్పాటు కొరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అలాగే ఇరిగేషన్ అధికారులు ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ తేజ ఈ కోదాడ సత్యనారాయణ ఈ హుజునగర్ రామకిషోర్ డీఐఓ ప్రేమ్చంద్ భూ సేకరణ విభాగం సూపర్ సీనియర్ అసిస్టెంట్ ఆకాష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 2న జరిగే బీసీ గర్జన సభను జయప్రదం చేయాలి

### మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్



సూర్యాపేట, జనవరి 29, మన సాక్షి:

ఫిబ్రవరి 2న వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పై ఉన్న బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని తక్కువ శాతం అగ్ర కులాలు పెత్తనం చెలాయిస్తూ బీసీ ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన కానీ వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ను వర్తింపజేయడం వలన బీసీ విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉండి కూడా బీసీలనుకు న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బీసీ మహా గర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్ పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకీరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలన ఆర్ఐ మల్లీశ్వర్ రెడ్డి



కంగ్టి, జనవరి 29, మన సాక్షి:

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర్ రెడ్డి కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక సాయం కోసం లబ్ధిదారులు పెట్టుకున్న దరఖాస్తుల వాస్తవ వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మండలంలోని తడ్కల్, చాప్టా (కే), జమ్గి (కే) తదితర గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 4 దరఖాస్తులపై విచారించినట్లు ఆర్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ గుండు మోహన్ లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# యూరియా సరఫరాకు చర్యలు.. మనసాక్షి కథనానికి స్పందన



పెన్ పహాడ్, జనవరి 29, మన సాక్షి


రైతులకు యూరియా కష్టాలు
రైతులకు యూరియా కష్టాలు
స్పందన మన సాక్షి
మన సాక్షి

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం పిఏసిఎస్ లో యూరియా కొరత అనే శీర్షిక సోమవారం మన సాక్షిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి బుధవారం ఆయన పిఏసిఎస్ అనంతారం లో ఆకస్మికంగా స్టాకు రిజిస్టర్లు రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న విధానాన్ని ఎరువుల స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించి రైతులతో వివరణ తీసుకున్నారు. ఇప్పటి నుండి రైతులకు ఎరువులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తామని ఆయన రైతులకు తెలిపినారు. రైతులు అధికంగా యూరియా వాడకుండా పిచికారి పురుగుమందులను మోతాదు నీటిలో కలుపుకొని పిచికారి చేయవచ్చు.. ఈ విధంగా చేయడం వలన ఓరిని పురుగుల తినకుండా అదుపు చేయవచ్చని ఆయన రైతులకు తెలిపినారు. వరి పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి అనిల్ కుమార్, విస్తరణ అధికారి శ్రావణి, సంఘ సభ్యులు సతీష్, లక్ష్మారెడ్డి రైతులు పాల్గొన్నారు

# నేషనల్ క్రెడిట్ వర్క్ ఫ్రేమ్ తో అత్యున్నత ప్రమాణాలు



మదనపల్లి, జనవరి 29, మన సాక్షి:

మదనపల్లె దగ్గరున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ రివ్యాంపింగ్ కరికులం, బోధనా శాస్త్రం మరియు మూల్యాంకనం అనే అంశం పై వర్క్షాప్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వై. నరసింహులు, డైరెక్టర్, యుజిసి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ మరియు రాయలసీమ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థలలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ అమలు గురించి అవగాహన కల్పించడం మరియు చర్చించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని అన్నారు. బహుళ విభాగ విద్య, నైపుణ్య ఆధారిత అభ్యాసం మరియు విద్యా మార్గాల్లో వశ్యతను ప్రోత్సహించడంలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ యొక్క ప్రాముఖ్యతను అధ్యాపకులకు వివరించారు. ఈ ఫ్రేమ్వర్క్ జాతీయ విద్యా విధానం 2020తో సమానంగా ఉంటుంది అని, సాధారణ, వృత్తి మరియు అనుభవపూర్వక అభ్యాసాన్ని క్రెడిట్ ఆధారిత గుర్తింపుతో సమగ్రపరచడం ద్వారా విద్యకు సమగ్రమైన మరియు సమగ్ర విధానాన్ని నిర్ధారిస్తుంది అని అన్నారు. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక పునర్నిర్మాణం, ప్రభావవంతమైన జ్ఞాన బదిలీ కోసం వినూత్న బోధనా విధానం, మరియు విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి ఫలితాల ఆధారిత అంచనాలు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, ఉపాధి సామర్థ్యం మరియు ప్రపంచ పోటీతత్వాన్ని పెంచే ప్రగతిశీల విద్యా సంస్కరణలను స్వీకరించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు.

## తడ్కల్లో క్యాటీల్ షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో



కంగ్టి, జనవరి 29, మన సాక్షి:

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న క్యాటీల్ షెడ్ పనులను ఎంపీడీవో సత్తయ్య బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. క్యాటిల్ షెడ్ (పశువుల పాక) లకు పెయింట్ వేసి బోర్డు ఏర్పాటు చేసే విధంగా చూసుకోవాలని కార్యదర్శి శ్రీనివాసరావుకు సూచించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన నర్సరీలను తనిఖీ చేశారు. ఈ మేరకు నర్సరీ నిర్వాహకుల ఆయన మాట్లాడారు. ప్యాకెట్లో మట్టి నింపి, విత్తనాలు వేస్తున్న పనులను పరిశీలించారు. మట్టి నింపిన ప్యాకెట్లను వరుస క్రమంలో పెట్టి నీరు పట్టాలని నిర్వాహకులకు సూచించారు. నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ రవీందర్ రెడ్డి, గంగామణి, రుస్తుం జలీల్ తదితరులు ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

రామసముద్రం, జనవరి 29, మన సాక్షి:



అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని సచివాలయంలో ఎంపీడీవో భాను ప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో భాను ప్రసాద్ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరం

## ఆర్టీసీ ఉద్యోగులు సమాజానికి ఆదర్శం: జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి

**నల్లగొండ, జనవరి 29, మన సాక్షి:**

నల్గొండ రీజియన్ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే.జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ బస్టాండ్ ఆవరణంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ ఛైర్మెన్ గోలి అమరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతతో పాటు ప్రయాణికుల భద్రత కూడా ముఖ్యమని సమాజానికి తమ వంతు సేవ చేయాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు రక్తదాన చేయడం అభినందనీయమని గతంలో కూడా అనేకసార్లు ఆర్టీసీ ఉద్యోగులు రక్తదాన శిబిరం నిర్వహించారని ప్రశంసించారు గత సంవత్సరం అత్యధిక సార్లు రక్తదానం చేసిన నల్గొండ ఆర్టీసీ ఉద్యోగులు వెంకట్ రెడ్డి 51సార్లు ఎం ప్రభాకర్ రావు 38 సార్లు రక్తదానం చేసినందుకుగాను రాష్ట్రస్థాయి గవర్నర్ అవార్డులు అందుకున్నారని తెలియజేస్తూ ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు .రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి మాట్లాడుతూ మా సిబ్బంది ఉద్యోగంతో పాటు ప్రయాణికుల క్షేమంగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉన్నతాధికారుల సూచనతో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా రెడ్ క్రాస్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అందులో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఏడు డిపోల నుండి ఉద్యోగులు




స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగిందని దాదాపు 105 యూనిట్స్ రక్తాన్ని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కి అందించామని తెలిపారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ అధికారుల కార్మికుల లక్ష్యమని అందుకు ప్రజలు సహకరించాలని కోరుతూ రక్తదానం చేసిన ఆర్టీసీ సిబ్బందికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు డిప్యూటీ ఆర్ ఎం లు ఎం మాధవి శివశంకర్ డిపో మేనేజర్ శ్రీనాథ్ ఎల్ వో ప్రభాకర్ ఎంసీ వెంకట్ రెడ్డి పిఎ పాండయ్య సిబ్బంది తయాప్ అమన్ కవిత ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్ ఎన్నమల్ల అంజయ్య నేతి విప్లవ కుమార్ సద్దాం హుస్సేన్ రెడ్ క్రాస్ సిబ్బంది మెడికల్ ఆఫీసర్ సివి రాములు వివిధ డిపోలో మేనేజర్లు ఆర్టీసీ కార్మికులు సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ రూల్స్ తెల్సుకుని ప్రయాణం చెయ్యాలి

**మేళ్లచెరువు,జనవరి 29,మన సాక్షి:**



మేళ్లచెరువు మండల కేంద్రంలోని మై హోమ్ ఇండస్ట్రీస్ లో బుధవారం 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలానీ పాల్గొని మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన లేకుండా,ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా కొన్ని లక్షల మంది ఏటా రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే వారంతా తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియామవాళిని పాటించాలని అన్నారు.ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వం అనుసరిస్తున్న రోడ్డు రవాణా భద్రత చట్టాల పై ప్రజెంటేషన్ ద్వారా డ్రైవర్స్ కి అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై రోడ్డు ప్రమాదాలాలో మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రత పై అవగాహన పెంచు కోవాలని, పరిమిత వేగంతో ప్రయాణం చేస్తూ సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించటం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ పర్మిట్ లేకుండా వాహనాలు నడిపితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యత గా వారి పిల్లలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని చెప్పారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై మై హోమ్ సంస్థ పాటిస్తున్న భద్రత నియమావళిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా కార్మికులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్) ఉత్తమ్ సింగ్, పర్సనల్ సీనియర్ జియం నాగేశ్వరావు, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ నరేందర్, సేఫ్టీ డిజియం సూర్యనారాయణ, సీనియర్ మేనేజర్ వేణు నాయుడు, సేఫ్టీ మేనేజర్ కిషన్, జగదీష్ వివిధ శాఖల విభాగ అధిపతులు ఉద్యోగులు, కార్మికులు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# వేతనాలు లేక మూడు నెలలు జీవనం గడిచేది ఎట్లా..?

## ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



**పెన్ పహాడ్,జనవరి 29,మన సాక్షి:**

పెన్ పహాడ్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు మూడు నెలలుగా వేతనాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మూడు నెలలుగా జీవనం గడిపేది ఎట్లా? అని తమ ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో జన్ఙనాల వెంకటేశ్వరరావు కి వినతిపత్రం అందజేసినారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఉద్యోగస్తులు ఏపీ ఓ వి రవి, ఈసీ మహేష్, సాంకేతిక సహాయకులు ఏక స్వామి, వెంకటేశ్వర్లు ,రామ్ కుమార్, అనూష, కంప్యూటర్ ఆపరేటర్లు నగేష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణం కు నిధులు మంజూరు

**శాలిగౌరారం,జనవరి 29,మన సాక్షి:**

శాలిగౌరారం మండలంలోని పంచాయతీరాజ్ ఎం ఆర్ ఆర్ గ్రాంట్ కింద బీటి రెన్యువల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్టు శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి తెలిపారు.బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ -గురజాల రోడ్డు నుంచి భైరవునిబండ వరకు 9 కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలు, భైరవునిబండ నుంచి అమ్మనబోలు 5.20 కిలోమీటర్లు 1 కోటి 31 లక్షలు , గురజాల నుంచి ఉప్పలంచ 8 కిలోమీటర్లు 1 కోటి 98 లక్షల బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేందుకు సహకరించిన రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కొరి పల్లి శ్రీనివాస్ కు అభినందనలు



**ఖమ్మం బ్యూరో, జనవరి 29 మన సాక్షి**

శ్రీ అభయ హాస్పిటల్, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టరేట్ పొందిన కొరిపల్లి శ్రీనివాస్ ని ఖమ్మం శ్రీ అభయ హాస్పిటల్ వైరా రోడ్డు ఖమ్మం నందు శాలువా కాపీ అభినందనలు తెలిపి మాట్లాడుతూ తల్లి తండ్రి కూతురు పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు ప్రజలకు చేస్తున్న సేవ కు మంచి గుర్తింపునిచ్చి "డాక్టర్ రేట్ " తీసుకున్నందుకు అభినందనలు తెలియజేసినారు శ్రీ అభయ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ స్టాప్ నాగేశ్వరరావు నజీర్ రవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు కొరిపల్లిశ్రీనివాస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అజాగ్రత్త గా నడపటం వలన ప్రమాదాలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



**పెద్దపల్లి, జనవరి, 29: మన సాక్షి,**

రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి, రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి, ర్ టీ వో,కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ గారు కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఏం, వి, ఐ,మధు మరియు సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్జర్, రెడ్డి మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆరు పథకాలలో రాజకీయ నాయకుల జోక్యం నివారించాలి

**నేలకొండపల్లి, జనవరి 29 మన సాక్షి:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం ను నివారించాలని సీపీఐ ఎంఎల్ మాస్లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి ప్రతం ను స్థానిక తహశీల్దార్ కు అందించారు. ఈ ' సందర్భంగా ఆయన మాట్లాడారు... పథకాలలో అర్హత కలిగిన వారికి మాత్రమే పథకాలు అందించాలని కోరారు. పథకాలలో ప్రభుత్వం విధి విధానాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలలో ప్రకటించిన వారిలో ఎక్కువ మంది అనర్హులు ఉన్నారని మండిపడ్డారు. సమగ్ర విచారణ నిర్వహించి, అర్హత కలిగిన వారిని లబ్దిదారులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పైరవీకారుల పెత్తనం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిర్రా బిక్షం, రామదాసు, అనిత, నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.
ఇసుక, మట్టి అక్రమ రవాణా ను అరికట్టాలి... బీజెపీ మండలం లో ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్' చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె కృష్ణారావు, సయ్యద్ మోహినుద్దీన్, కె.నాగేశ్వరరావు, తొగాటి నాగచారీ,నాగసాయి, నరసింహారావు, గణేష్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 29: మన సాక్షి**



భీంగల్ మండల పీఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ మహేశ్ తెలిపారు. భీంగల్ పీఎస్ పరిధిలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పట్టుబడినట్లు వివరించారు. అతన్ని బుధవారం ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్లో హాజరు పరచగా మేజిస్ట్రేట్ గంగాధర్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ వివరించారు.

# ఘనంగా ఆత్మీయ సమ్మేళన వేడుకలు



**కొల్చారం, జనవరి 29, మన సాక్షి**

మండల కేంద్రమైన కొల్చారం బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభ మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ ఆధ్వర్యంలో సభ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పుర్ర ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోదావరి,గోషకే యోహాన్ మాట్లాడుతూ, 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కొల్చారం మండలంలో ఎస్సీలు ఇంతవరకు ఎంపీపీ జడ్పిటిసి పదవులు పొందలేకపోయారు.అది రాజకీయ నాయకుల లోపమా అధికారులలోపమా అని ప్రశ్నించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధంగా రాజకీయ నాయకులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండలంలో ఎంపీపీ జడ్పిటిసి పదవులకు ఎస్సీలు అర్హులు కారా అని ప్రశ్నించారు.రానున్న స్థానిక ఎన్నికల్లో, జడ్పిటిసి ఎంపిపి ఎన్నికలు కేటాయించకపోతే, ఉద్యమం ఉప్పెనల ఎగిసిపడుతుందని వారు డిమాండ్ చేశారు. ఎస్సీలకు నిర్బంధమైన విద్య అందించాలని, అంబేద్కర్ అభయహస్తం ప్రతి ఇంటికి అందించే విధంగా చూడాలి.ఎస్సీ భూములకు సంపూర్ణ పట్టాలు కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చూసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పైతర మాజీ సర్పంచి వెల్మకన్న ఎల్లేశం, ఎంపీటీసీ ఆరాట్ల ఎల్లయ్య, కోనాపూర్ మాజీ సర్పంచ్ కన్నారం రమేష్, మాజీ సర్పంచ్ కన్నారం దేవదాసు, ఉప సర్పంచ్, బాబయ్య, ఎమ్మార్పీఎస్ కార్యదర్శిలు ఎర్రోళ్ల సంజీవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరికెల ప్రవీణ్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, బంగారిగల్ల దుర్గయ్య, రాజుగారి కృష్ణ, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, మాజీ సర్పంచ్ పద్మయ్య, సీనియర్ జర్నలిస్టు గామిని జైపాల్. నాగయ్య భూమయ్య, దాసు, ఎల్లేశం, శ్రీనివాసు, లక్ష్మణ్, ప్రభాకర్, నర్సింలు, మురుషత్ కిష్టయ్య పెంటయ్య, పద్మయ్య కుమార్ శ్రీనివాస్ కుమార్ నితిన్ అఖిల్ జాను ప్రతాపు, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల్లో రావిచెట్టు,వేపచెట్టు ఎందుకు కలిసి ఉంటాయో

**సూర్యాపేట,జనవరి 29,మన సాక్షి:**



రావిచెట్టుకి అశ్వత్థవృక్షం అని, బోధివృక్షం అని పేర్లు ఉన్నాయి. చాలా చోట్ల దేవాలయం లల్లో రావిచెట్టు,వేపచెట్టు కలసి ఉంటాయి.ఎక్కువ చోట్ల రావి,వేప చెట్లు కలిపి ఉంటాయి.రావిచెట్టు పురుషునిగాను, వేపచెట్టు స్త్రీగాను భావించి హిందువులు ఎక్కువగా పూజిస్తారు.రావిచెట్టును విష్ణు స్వరూపంగా,వేపచెట్టును లక్ష్మీ స్వరూపంగా భావించి ప్రదక్షిణలు చేస్తుంటారు.ఇలా జంట వృక్షాలను పూజిస్తే దాంపత్య దోషములు ఉంటే అవి పరిష్కారం అయ్యి సంసారం అన్యోన్యంగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి. అది హిందువులకు నమ్మకంకూడా. రావిచెట్టు గురించి పద్మపురాణంలో వివరించి ఉంది.రావిచెట్టులోని అణువణువు నారాయణ స్వరూపమే అని ఆగమశాస్త్రాలు కూడా చెబుతున్నాయి. ఇదే విషయాన్ని స్కంద పురాణం కూడా చెబుతుంది.అందుకే శ్రీకృష్ణుని వటపత్రశాయి అని కూడా అంటారు. పిల్లలకి చిన్నప్పుడు పడుకోపెట్టడానికి జోలపాడేవారు.అపాటలో వటపత్రశాయికి వరహాల లాలి అని పాడుతూ నిద్రపుచ్చేవారు.ఇప్పుడు తల్లులు అటువంటి పాటలు పాడటం లేదు. రామాయణం, భాగవతం కథలు చెప్పడం లేదు.పాత తరం పాత తరమే.ఆరోజులు మళ్ళీ రావాలని కోరుకుందాం.జోతిశ్య శాస్త్రంలో రావిచెట్టుకి ఒక ప్రత్యేకత ఉంది. శనిదోషం పోవాలంటే ప్రతిరోజు రావిచెట్టు నీడన నిలబడాలి. రావిచెట్టుకి నమస్కారం చెయ్యాలి.రావిచెట్టుని హత్తుకోవాలి.ఈ విధంగా కొన్ని రోజులు చేస్తే శనిదోషం తొలుగుతుందని శాస్త్రం. రావిచెట్టు కొమ్మలతో యజ్ఞ యాగాల చేస్తారు..!సన్యాసులు రావిచెట్టు కర్రను దండంగా చేసుకుంటారు.రావిచెట్టు నీడన కొంచం సేపు కూర్చుంటే బీపీ తగ్గుతుంది. రావిచెట్టు గాలి మంచి ఆలోచనలు కలిగిస్తుంది.శుద్ధోధనుని కుమారుడైన సిద్దార్ధుడు,ఎన్నో సంవత్సరాలు ఎందరినో సేవించిన కలగని జ్ఞానోదయం,రావిచెట్టు కింద విశ్రమించిన తరువాత మహాజ్ఞానోదయం కలిగి బుద్ధుడు అయ్యాడు.అందువల్లనే రావిచెట్టును బోధివృక్షం అంటారు. బౌద్ధ మతస్థులకు రావిచెట్టు మహాపవిత్రమైనది.శ్రీకృష్ణుడు చివరిదశలో రావిచెట్టు క్రిందనే ప్రాణత్యాగం చేశాడు అని శాస్త్రాలలో కూడా ఉంది.రావిచెట్టు ఆడ మగ పువ్వులు కాయలు రెండు కాస్తాయి.వేపచెట్టు కూడా ఎన్నో ఔషధ గుణాలు కలిగిన అద్భుతమైన చెట్టు.వేప చెట్టు ఆకులను ఎన్నో రోగాలకు మందుగా వాడుతున్నారు.వేప చెట్టు గాలికి,ఎన్నో రోగాలు,క్రిములు నశింపచేసే గుణంఉన్నది. వేపాకులను నీటిలో వేసి మరిగించి తాగినా,స్నానం చేసినా అనేక రోగాలు పోతాయి.అందుకే ఉగాది ముందురోజులలో పొంగు చూపినవారిని వేపాకులపై పడుకోబడతారు. అమ్మవార్లకు వేపాకు బాగా ఇష్టం. అందుకే జాతర్ల సమయంలో వేపాకు ఎక్కువగా వాడతారు. వేపచెట్టు వంటి దివ్య ఔషద వృక్షం భూలోకంలో మరొకటి లేదు.ఇంతకు ముందు ప్రతి ఇంటిదగ్గర వేప చెట్టు ఉండేది.ఇప్పుడు ఎక్కడో ఒకటీ కనిపిస్తుంది.మన హిందూ సంప్రదాయాలలో ప్రతిఒకటి అద్భుతమే, ప్రతి ఒక్కటీ జీవనవిధానానికి సంబంధించినవే.

# 31న సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్లో వజ్రోత్సవ వేడుకలు

## పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, జనవరి 29, మన సాక్షి:**




సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ ని స్థాపించి 60 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ హృదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనవరి 31 రోజు నిర్వహించే ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. బుధవారం నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్డు లోని సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1965 లో పాఠశాలను స్థాపించిన నాటి నుండి నేటి వరకు 60 ఏళ్ల కాలంలో వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు. వజ్రోత్సవ వేడుకలు ఈనెల 31న సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. పూణే ప్రావిన్స్ చైర్మన్ మరియు ప్రావిన్షియల్ సుపీరియర్ జైకో గెర్వాసిస్ అధ్యక్షత వహించే ఈ వజ్రోత్సవ వేడుకలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైకోర్టు మాజీ జడ్జి, రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్ లు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సేవా దృక్పథంతో తమ విద్యాసంస్థను నడుపుతున్నామని, అదే తమ నినాదమని అన్నారు. కుల,మత,లింగ బేధాలు లేకుండా విద్యార్థులందరికీ సంపూర్ణమైన విద్యను అందజేస్తున్నామని, ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ తెలుసని అన్నారు. పాఠశాల వజ్రోత్సవ వేడుకలను గత ఏడాది జూన్ 25న ప్రారంభించామని, నాటి నుండి నేటి వరకు అంతర్ పాఠశాలల క్రీడా పోటీలతోపాటు ఎన్నో రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు 22 మంది ప్రిన్సిపాల్స్ పనిచేశారని, వారంతా ఈ విద్యాసంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. తాను ప్రిన్సిపాల్ గా ఉన్న సమయంలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉందని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో సెయింట్ ఆల్ఫోన్సస్ ప్రైమరీ స్కూల్ ఇంచార్జి కేథరీన్,పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, జిలాని, స్వర్జన్, పాఠశాల ఉపాధ్యాయులు బాలశౌరి రెడ్డి, జయంత్ కుమార్, సుందరి, లూర్దు రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఏచూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు తదితరులు ఉన్నారు.

## అన్ని దారులు ఏడుపాయల వైపే

### మాఘ స్నానాలకు పోటెత్తిన భక్తజనం



**కొల్చారం, జనవరి 29, మన సాక్షి**

మాఘ స్నానాల కోసం బుధవారం ఏడుపాయలకు భక్తజనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 10:30 గంటల నుండి మెదక్ హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలతో పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయల వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనాలను నది మొదటి బ్రిడ్జి దాటగానే నిలిపివేశారు. పోతంశెట్టిపల్లి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై , టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో ట్రాఫిక్ రద్దీని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది నియంత్రించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాలను క్రమ పద్ధతిలో విల్లేల చేయడంతో ట్రాఫిక్ రద్దీ సద్దుమణిగింది. గత ఏడాదితో పోల్చితే జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చినట్లు పలువురు భక్తులు తెలిపారు. పోతంశెట్టిపల్లి శివారులోని మొదటి బ్రిడ్జి వద్ద మంజీరా నది లో,గణపురం ఆనకట్ట వద్ద ఏర్పాటుచేసిన స్నాన ఘట్టాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు మాఘ స్నానాలు చేశారు. మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద హైదరాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఆపించి ప్రయాణికులను వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. సుమారు గంటసేపు ఆర్టీసీ డిఎం టీ జంక్షన్ వద్ద రోడ్డుపైనే నిలబడి బస్సులను ఆపుతూ ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, మహిళ ఏఎస్ఐ వాణి, పోలీస్ సిబ్బంది, ప్రభాకర్, శంకర్రావు, సౌందర్య,సాయిబాబా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు



**ఖమ్మం బ్యూరో, జనవరి 29 మన సాక్షి:**

ఖమ్మం పట్టణం లోని 22వ డివిజన్లో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బండ్ల మాధురి రీగన్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షతన స్థానిక 1 టౌన్ స్తంభాన్ని నగర్ ఏరియా నందుగల బూత్ నంబర్ 264 , 265 , 322 లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీ మూర్తులకు , బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన అంగన్వాడి కేంద్రాలను సందర్శించడం జరిగింది . పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం , మౌలిక వసతుల గురించి అక్కడ ఉన్న టీచర్స్ ను , ఆయా లను అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా , మంద సరస్వతి , బోయినపల్లి చంద్రశేఖర్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , పిల్లలమర్రి వెంకట్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , దీకొండ శ్యామ్ , ఉరకొండ ఖాదర్ , గోలీ ఫణి కుమారి , గోలీ వెంకటేశ్వర్లు , కందిమల్ల రామారావు పాల్గొనడం జరిగింది.

## రామదాసు జయంతి ఉత్సవాలు.



**నేలకొండపల్లి, జనవరి 29 మన సాక్షి:**

కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలను వచ్చే నెల 1,2, 3 తేదీలలో నిర్వహించనున్నారు. భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, పాలనా యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం. శ్రీ భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్తంగా ఉత్సవాలను నిర్వహించనున్నారు. జయంతి ఉత్సవాల కు సంబంధించిన కరపత్రాలను బుధవారం రామదాసు ధ్యాన మందిరంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆవిష్కరించారు. ఉత్సవాలను 1 వ తేదిన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో పాటు ఎంపి, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, గ్రామ పెద్దలు రాయపూడి శ్రీనివాసరావు, తెల్లగొర్ల లింగస్వామి, వాసం లక్ష్మయ్య, దేవరశెట్టి లక్ష్మణావు, జీ.వీ.ఆర్.గుప్తా, చిన్నంశెట్టి రాంబాబు, కడియాల నరేష్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు, మందిరం అర్చకులు సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి



**మఠంపల్లి,జనవరి 29,మన సాక్షి:**

మఠంపల్లి మండలంలోని ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామంలో 13వ బొడ్రాయి ముత్యాలమ్మ ఎల్లమ్మ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భరత్ నాయక్, మండల నాయకులు తులసి రామ్ నాయక్ , మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాలోతు ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచులు భూక్య నాగు నాయక్, బానోతు నాగు నాయక్, మాలోతు నాగు నాయక్ ,భూక్య భరత్, బానోతు నాగు నాయక్ మాలోతు జ్యోతి శ్రీను నాయక్ ,భూక్య సీతా రవీందర్ నాయక్, పున్నా నాయక్, వీరన్న నాయక్, నాగేశ్వరరావు, భూక్య లోకనాథం నాయక్, భూక్య గోవర్ధన్ నాయక్, కుక్కడపు హనుమాన్ సింగ్, భూక్య రాహుల్ నాయక్, మాలోతు చింటూ నాయక్, మాలోతు రవీందర్ నాయక్, మాలోతూ దశరథశంకర్ నాయక్, సక్రు నాయక్, మాంగు నాయక్, బానోతు లచ్చిరాం, బాణోతు ఆలీ, మలోతు భజ్జు, రామచంద్రు, యూత్ అధ్యక్షులు బానోతు సతీష్ నాయక్, స్వామి, ఈశ్వర్, అభిరామ్, భూక్యా సత్యనారాయణ, డెభ, నంద మొదలైన వారు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు, జనవరి 29 మనసాక్షి:**

కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వినేక్కి తీసుకోవాలని బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ముందు గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్,న్యాయవాది శేఖర్,శివలింగం,సుధాకర్,లు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**నడిగూడెం,జనవరి 29,మన సాక్షి :**



గ్రామాల్లో పార్టీ పటిష్టతకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బృందావనపురం, కేశవాపురం గ్రామాలలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయా గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.బృందావనపురం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కాసాని శ్రీను,ఉపాధ్యక్షుడిగా పొలంపల్లి చందర్ రావు,ప్రధాన కార్యదర్శిగా మామిడి మహేష్, కేశవాపురం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శివరాత్రి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా షేక్ రషీద్, ప్రధాన కార్యదర్శిగా చింత త్రిమూర్తి, కార్యదర్శిగా దారా రాజు, కోశాధికారిగా సుంకోజు కరుణాచారి, కరీంనగర్ గా పనస మహేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు గోవర్ధన్, కటికల పుల్లయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపాల పురుషోత్తం, పుట్టా చంద్రయ్య,పుట్టా శీను,పుట్టా చిరంజీవి, కంభంపాటి శ్రీనివాస్, కంభంపాటి చైతన్య, కాసాని పెద్ద బిక్షం, చింతల నాగేశ్వరరావు అర్జున్ రావు, సుబ్బారావు, ప్రసాద్,ఉపేందర్,గోపయ్య, అంజి పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జనవరి 29, మన సాక్షి:**

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు..అలాగే ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన నిర్వహించారంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.గతంలో ఉపాధి హామీ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలన 20 రోజుల పని దినాలు లేక ఆత్మీయ భరోసాకు కూలీలు దూరమయ్యారన్నారు.ఇప్పటి నుంచైనా ఉపాధి హామీ సిబ్బంది వందరోజుల పని దినాలు కూలీలకు కల్పించాలంటూ ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ లోని ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరయ్యే ఇంటి నమూనా నిర్మాణం చేపట్టి, 40 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నమూనాను చూసి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన పెంచుకుంటారని అన్నారు.పథకాల అమలులో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అధికారులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.నిజమైన అర్హులకు పథకాలు లబ్ధి చేకూరేలా అధికారులు పారదర్శకత పాటించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా అయ్యలగుట్ట జాతర




**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 29: మన సాక్షి**

వేల్పూర్ మండల రామన్నపేట్ గ్రామంలో అయ్యల గుట్ట శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామికి ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుప్రక్క గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.

## ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 29 మనసాక్షి**



వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అప్లై చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధముగా ప్రజా ఆరోగ్యం కొరకు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్య తరగతి, సకల జనులకు న్యాయం చేకూరుస్తుందని తెలియపరిచారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలకి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సడిమల బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొప్ప శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్నేని అంజన్ రావు, లింగంపల్లి ఎల్లా గౌడ్, బొప్ప భూమాలింగము, ఓదాల శీను, బొప్ప విష్ణు, తాండ్రగిరి రావు, రమేష్. శ్రావణ్ రావు, గాండ్ల రవి, తిరుపతి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు బడా భీంగల్ విద్యార్థి ఎంపిక

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 29: మన సాక్షి**



ఈనెల 31 నుండి ఫిబ్రవరి 3 వరకు జాతీయస్థాయి జూనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ పోటీలు తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలో జరగనున్నాయి..జాతీయస్థాయి జూనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామం ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారిని పి, కీర్తి సుధ జాతీయస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పిడి భూపతి తెలిపారు.వీరిని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి గౌడ్ మరియు అసోసియేషన్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్ అభినందించడం జరిగింది.. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణస్వామి,మరియు వీడీసీ సభ్యులు అధ్యక్షులు సాయిబాబా, గంగాధర్ మహేష్, సాయి, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం అభినందించరు..

# రోడ్డు భద్రతా నియమాలు అవగాహన కలిగి ఉండాలి: సిఐ శివ శంకర్

**నారాయణపేట టౌన్, జనవరి 29 మనసాక్షి :-**



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి చదువుపై శ్రద్ధ కనపరుస్తూ సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు స్కూల్ నుండి ఇంటికి వచ్చే సమయంలో కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదు అని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే, మిమ్మలని వేధిస్తే వెంటనే పోలీసులకు లేదా టీచర్లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మీ జీవితాలను మార్చాలంటే ఒక్క చదువుతోనే అవుతుందని కావున ప్రతి ఒక్కరు చదువుపై శ్రద్ధ కనబరుస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ఇప్పటినుండి చదవాలని సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచి దన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం అన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటినుండి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాటి పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గ సూచికలు స్పీడు బేకర్లు సీసీ కెమెరాలు ఏర్పాటు

**ఖమ్మం బ్యూరో, జనవరి 29 మన సాక్షి:**



స్థానిక 1వ పట్టణం 23, 24 వ డివిజన్ ముస్థాఫా నగర్ నందు రోడ్డు మార్గ సూచికలు , ప్రధాన కూడలి యందు సెంట్రల్ లైటింగ్ , ప్రభుత్వ పాఠశాల , కళాశాలల ముందు స్కూల్ జోన్ బోర్డ్ , స్పీడు బేకర్లు ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా కు భారతీయ జనతా పార్టీ 1వ పట్టణ కమిటీ మరియు అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన వినతి పత్రాన్ని అందించారు . అలాగే ఆహార భద్రద కార్డు , ఇందిరమ్మ ఇండ ఎంపికయందు అర్హులైన ప్రతి పేద వారికి రాజకీయలకు అతీతముగా పారదర్శకంగా ఏపింక చేయాలని కోరారు . ముస్తాఫా నగర్ ఏరియ గుర్రాల బొమ్మ సర్కిల్ నందు రోడ్డు మార్గ సూచికలు లేనందున భారీ వాహనములు తిరుగుటకు ఇబ్బంది కరముగా ఉన్నదని అట్టి మూడు రహదారుల వద్ద ట్రాఫిక్ సమస్యలు నిరంతరము ప్రమాదాలు జరుగుచున్నవి అని రాత్రి సమయం నందు సరైన లైటింగ్ లేకపోవుట దీనికి ప్రధాన కారణం అన్నారు . అలాగే అక్కడ సి.సి కెమారాలు ఏర్పాటు చేయాలని కోరారు . అలాగే శాంతి నగర్ కళాశాల వద్ద విద్యార్థులు నిరంతరము వాహనదారుల చేత ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. కనీసం బోర్డ్ సూచికలు , స్పీడ్ బ్రేకర్లు లేకపోవటం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు . ఒకసారి పర్యవేక్షించగలరు అని కోరారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ , జిల్లా నాయకులు మంద సరస్వతి , బోయినపల్లి శేఖర్ , వేల్పుల సుధాకర్ , వీరవల్లి రాజేష్ , మార్తి ప్రసాద్ , వీరాస్వామి , బండ్ల రిగాన్ , రవి రాథోడ్ , రుద్రగాని మాధవ్ , టౌన్ నాయకులు పాలేపు రాము , జగదీష్ , ఫణికుమారి , జనార్దన్ , యుగంధర్ నాగేందర్ , శ్రీకాంత్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ ను కలిసిన స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 29 మనసాక్షి**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి బుధవారం చిన్మయ మార్గం కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథులు కలిశారు. ఇటీవల మీరు మిర్జాగూడ చిన్మయి మార్గ్ అసోసియేషన్ ప్రతినిధులు 66 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందని దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇళ్లను కూల్చివేయాలని హైడ్రా ను ఆశ్రయించారు. స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్మయి మార్గ్ కు వచ్చి రోడ్డు ఆక్రమణలకు గురైన ఇళ్లను గుర్తించి మార్కింగ్ చేసి వెళ్లారు. దీంతో బాధితులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ లతో కలిసి హైడ్రా కమిషనర్ ను కలిశారు. తమ దశాబ్ద కాలం నుంచి ఇల్లు నిర్మించుకొని చిన్మయి మార్గ్ ప్రాంతంలో నివాసముంటున్నాము, ముమ్మాటికి 66 ఫీట్ల రోడ్డు లేదని స్పష్టంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, చిన్మై మార్గ్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు




**నారాయణపేట టౌన్, జనవరి 29 మనసాక్షి**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు పలు సామాజిక అంశాల పై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడుద్దన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ప్రిన్స్ పాల్, లెక్చరర్స్, భరోసా టీమ్ సభ్యులు ప్రమీల, దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 29, మన సాక్షి:**



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఎ ా ట ి ం చ ా ల ని తెలిపారు..అలాగే ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన నిర్వహించారంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.గతంలో ఉపాధి హామీ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలన 20 రోజుల పని దినాలు లేక ఆత్మీయ భరోసాకు కూలీలు దూరమయ్యారన్నారు.ఇప్పటి నుంచైనా ఉపాధి హామీ సిబ్బంది వందరోజుల పని దినాలు కూలీలకు కల్పించాలంటూ ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ లోని ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరయ్యే ఇంటి నమూనా నిర్మాణం చేపట్టి, 40 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నమూనాను చూసి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన పెంచుకుంటారని అన్నారు.పథకాల అమలులో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అధికారులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.నిజమైన అర్హులకు పథకాలు లబ్ధి చేకూరేలా అధికారులు పారదర్శకత పాటించాలని కోరారు.

# మంత్రి పొంగులేటి క్యాంపులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**ఖమ్మం బ్యూరో, జనవరి 29మన సాక్షి**

పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు ఖమ్మం రూరల్ మండల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 70మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోటి రమణ, పీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంతులు నాయక్, చిన్న కృష్ణారావు, వంగూరి రవి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, కేతినేని వేణు, అజ్మీర అశోక్ నాయక్, వీరెల్లి అప్పారావు, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

## అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ,

**పెద్దపల్లి,ధర్మారం,జనవరి 29 : మన సాక్షి**



స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సెన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ.పి సంపత్, డి.ఎం.సీ డి సతీష్ బాబు, శ్రీనిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు

# సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది..!

## నిలిచిపోనున్న 1962 పశు సంచార వాహన సేవలు

## దినదిన గండంగా కుటుంబ పోషణ

**కొండమల్లేపల్లి,జనవరి 29,మన సాక్షి:**



1962 సిబ్బందిపై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం వారు మూగజీవాల సేవలో ముందుంటారు. కానీ వారు అందిస్తున్న సేవలు పై ప్రభుత్వం మాత్రం శీతకన్నా చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాలు ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలా చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్థాకలి తో అలమడిస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయకపోవడంతో కుటుంబ పోషణ రోజురోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు ప్రజా ప్రభుత్వం లోనైన తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశ మిగిలింది ఇంకా చేసేది ఏమీ లేక నమ్మే సైరన్ మోగించారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా సేవలందిస్తున్న సుమారు 100 వాహనాలు సేవలు నిలిచిపోనున్నాయి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గకి ఒక వాహనం చొప్పున 100 వాహనాల సేవలందిస్తున్నాయి. 1962 సంచార సేవలు పశు వైద్యులు పారామెడికల్,సహాయకులు,డ్రైవర్లు,సేవలందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు లేక ఆర్థిక భారం కొట్టుమిట్టాలాడుతుంది. క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలందిస్తున్న ప్రజల నుండి అభినందన తప్ప ప్రభుత్వం నుండి నిధులు లేక సిబ్బంది వేతనాలు మాత్రం అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1062 మూగజీవాల సేవలను ప్రతిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలో మెరుపు సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వ నిధులు విడుదల చేసింది ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతుంది సేవలు మాత్రం నిబంధతతో చేస్తున్నారని ప్రభుత్వ స్పందించి తక్షణమే నిధులు విడుదల చేయాలని లేదంటే ఫిబ్రవరి 01 నుండి సమ్మెకు దిగుతామని ప్రభుత్వం హెచ్చరించారు.

# సీడీసీ చైర్మన్ గా సూర్యనారాయణ రెడ్డి

## ఉత్తర్వులు జారీ చేసిన కేన్ కమిషనర్ జి. మల్సూర్

**ఖమ్మం బ్యూరో జనవరి 29మన సాక్షి**



కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామానికి చెందిన యరబోలు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ షుగర్ అండ్ కేన్ కమిషనర్ డాక్టర్ జి. మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కి నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన గుదిమళ్ల మధు, చెన్నారం గ్రామానికి చెందిన జోగుపర్తి కృష్ణారావులతో పాటు షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై. కోటయ్యను, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. అప్పారావులను సభ్యులుగా నియమించారు.

# సక్రమంగా లేని ఉపాధి హామీ రికార్డులు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా

**మిర్యాలగూడ, జనవరి 29, మన సాక్షి :**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లకు ఉన్నతాధికారులు జరిమానా విధించారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు ప్రాజెక్టు అధికారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏపీవో కళావతి, విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు రికార్డులను పరిశీలించారు. రికార్డుల తనిఖీలో భాగంగా మస్టర్లలో కొట్టివేతలు, రికార్డులు సక్రమంగా లేకపోవడం, పనులకు వర్క్ సైట్ బోర్డులు పెట్టనందున, కొన్ని మస్టర్లలో కొట్టివేతలు ఉన్నందున జరిమానాలు విధించారు. పంచాయతీ కార్యదర్శులకు 22, 721 రూపాయలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 12,768 రూపాయలు, టెక్నికల్ అసిస్టెంట్లకు 14,568 రూపాయలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లకు 5980 రూపాయలను జరిమానంగా విధించారు.

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల అలజడి

**దమ్మపేట, జనవరి 29, మనసాక్షి :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ వాతావరణం, పథకాల అమలు గడువు, ఇంటర్, పదో తరగతి వార్షిక, ప్రవేశ పరీక్షలు, వేసవి కాలం దృష్ట్యా మరో నాలుగైదు నెలల తర్వాతనే ఎన్నికలు జరిగేట్టుగా కనిపిస్తున్నది. ప్రభుత్వం అమలు చేస్తున్న 4 పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి మార్చి 31 వరకు గడువుగా నిర్ధేశించింది. దీనిని కారణంగా చూపుతూ ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పథకాలు అన్ని గ్రామాల్లో అమలవ్వకుండా ఎన్నికలకు వెళ్తే ఫలితాలు మరో రకంగా ఉంటాయని అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే కీలక నేతలకు సమాచారం అందించినట్టుగా తెలిసింది. పారదర్శకత కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు రసాభాసాగా మారడంతో గ్రామాల్లో వాతావరణం కొంత మారింది. పథకాలకు అర్హులుగా ఎంపికైన వారు సైలెంట్‌గా.. ఎంపిక




కాని వారు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పట్లో ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలపై ప్రభావం పడుతుందని అధికార పార్టీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామసభల్లో ఆందోళనలు :**

ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన నాలుగు పథకాల్లో రేషన్ కార్డుల విషయంలోనే ప్రజల నుంచి కాస్త వ్యతిరేకత ఎదురవుతున్నది. గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు చాలా మంది కొత్త కార్డుల కోసం దాదాపు 3 సార్లు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, వారికి రేషన్?కార్డు రాలేదు. జాబితాలోనూ చాలా మంది పేర్లు మిస్ అయ్యాయి. దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ జాబితాను ప్రామాణికంగా తీసుకున్నారని గ్రామసభల్లో అధికారులను ప్రశ్నించారు. కొన్ని చోట్ల ఆందోళనలు సైతం జరిగాయి. ఈ నేపథ్యంలో అన్నింటిని పరిగణలోకి తీసుకున్న అధికార పార్టీ.. ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరికాదని ప్రాథమికంగా ఒక అవగాహనకు, అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

**ఓ వైపు పరీక్షలు.. మరో వైపు ఎండలు :**

మార్చి నెలలో ఇంటర్, ఆ తర్వాత పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. ఆ తర్వాత ప్రవేశపరీక్షలు నిర్వహించాల్సి ఉన్నది. అప్పటికే ఎండా కాలం ప్రారంభం అవుతుంది. వేసవిలో సహజంగానే వచ్చే విద్యుత్?అంతరాయం, తాగునీటి కొరత లాంటి సమస్యలను ప్రతిపక్షాలు పెద్దవిగా చేసి ప్రజలను మరింత రెచ్చగొడుతాయని, దీంతో సమస్య తీవ్రతరం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అందుకే వేసవి ముగిసిన తర్వాత ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు.

**కొనసాగుతున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన :**

రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంత పాలకవర్గాల గడువు ముగిశాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తవగా..ఎంపీపీ, జడ్పీచైర్మన్ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తున్నది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పాలకవర్గాల గడువు ఆదివారంతో ముగిసింది.

వీటన్నింటికి వరుసగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. ఒక ఎన్నిక ప్రారంభమైతే వరుసగా ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉంది

# మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

**వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి
నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## పర్యాటకులను ఆకట్టుకునేలా సమ్మక్క-సారలమ్మ జాతర

హైదరాబాద్:సమ్మక్క - సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా రెవెన్యూ, ఫారెస్ట్, టూరిజం డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ఆ యా శాఖల ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ జాతరతో పాటు ఆ సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారికి సీఎం సూచించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 10వ తేదీ లోపు పూర్తి టూరిజం పాలసీని సిద్ధం చేయాలని ఉన్నతాధికారులకు ఆయన గడువు విధించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టూరిజం పాలసీ విధి విధానాలు ఖరారు చేసేందుకు పలు శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. అందులోభాగంగా దేశ, విదేశాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీని రూపొందించాలని చెప్పారు. అలాగే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణ టూరిజం పాలసీ ఉండాలంటూ ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా వారికి వివరించారు. ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ తదితర ప్రాంతాలలో ఎకో టూరిజంను మరింత అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు
సిద్ధం చేయాలన్నారు. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాలను పరిశీలించాలంటూ ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజంకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.

# పరువు హత్య కేసులో ఆరుగురు అరెస్ట్

**సూర్యాపేట,జనవరి 29,మన సాక్షి**

కుల దురహంకారంతో పథకం ప్రకారం వడ్లకొండ కృష్ణను హత్య చేసిన ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. హత్య కేసుపై బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడించారు. హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కృష్ణ, పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల నవీన్ ల మద్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. దీంతో కృష్ణ తరచూ నవిన్ ఇంటికి వెళ్ళేవాడు. ఈ క్రమములో నవీన్ చెల్లెలు భార్గవి, బంటి ప్రేమించుకున్నారు. భార్గవి కుటుంబ సబ్యులు వీరి ప్రేమను అంగీకరించలేదు. దీంతో ఇరువురు కుటుంబ సబ్యులకు తెలియకుండా వివాహము చేసుకున్నారు. ఇది భార్గవి కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు.దీంతో వారు కృష్ణను అంతం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.ఇందులో భాగంగా తాళ్లగడ్డకు చెందిన బైరు మహేశ్ తో పాటు నల్గొండకు చెందిన మరో యువకుడు నువ్వుల సాయి చరణ్ సాయం తీసుకున్నారు.ప్లాన్ లో భాగంగానే కొన్నాళ్లుగా కృష్ణతో నిందితుడు బైరు మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. ఈ పథకాన్ని ఈ నెల 19వ తేదీన అమలు చేయాలని చూసినప్పటికీ సాధ్యం కాలేదు. మరోసారి ప్రయత్నించి విఫలం అయ్యారు.ఈ క్రమంలో ఈ నెల 26 న ఆదివారం రాత్రి హత్యకు పాల్పడ్డారు.ఇందుకు గాను 26 వతేదీ సుమారు 4.40 గంటల సమయములో మహేశ్ అనే నింధితుడు హత్యకు గురైన కృష్ణ కు ఫోన్ చేసి చేసి పని ఉన్నది రమ్మని చెప్పినాడు. బంటి వస్తున్నాను అని చెప్పగానే, పథకం ప్రకారం మహేశ్ వెంటనే నవీన్ కు ఫోన్ చేసి మేము వస్తున్నం, అలర్ట్ గా ఉండమని చెప్పినాడు. బంటి తన స్కూటి పై మహేశ్ ఇంటి ముందుకు రాగా మహేశ్ బంటి స్కూటి ఎక్కి ఇద్దరు పార్టీకి కావాల్సిన డ్రింక్స్, తినుబండారాలు కొనుక్కొని సూర్యాపేటలోని జనగామ క్రాస్రోడ్డు సమీపం లోని మహేశ్ వ్యవసాయ భూమి వద్ద కు చేరుకున్నారు. మహేశ్ మద్యం తాగగా, కృష్ణ కూల్ డ్రింక్ తాగాడు. ఆ రోజు సాయంత్రం అక్కడ సుమారు 3-4 గంటల సేపు కూర్చున్నారు. మహేశ్ కొద్ది దూరము వెళ్ళి నవీన్ కు ఫోన్ చేసి, నేను బంటి మెడ అందుకోగానే వారిని రమ్మని చెప్పినాడు.ఇంటికి వెళ్లుదామని బంటి స్కూటర్ స్టార్ట్ చేయగా, మహేశ్ స్కూటర్ వెనకాల ఎక్కి కూర్చున్నాడు.బంటి స్కూటర్ కదిలిస్తుండగా మహేశ్ బంటి మెడకు చుట్టూ చేయి వేసి గొంతు



నొక్కి గట్టిగా పట్టుకున్నాడు. అప్పటికే అక్కడ కంప్లచెట్లలో దాక్కున్న నవీన్, వంశీలు పరిగెత్తుకుంటూ వచ్చారు.వెంటనే బంటి కాళ్ళు వంశీ పట్టుకోగా, నవీన్ కూడా బంటి గొంతు పట్టికొని వత్తినాడు. కొట్టి చనిపోయినాడని నిర్ధారించుకున్న తరువాత నవీన్ తన ఎర్టీగ కారులో ఉన్న ఒక ప్లాస్టిక్ పెద్ద బస్తా లో బంటి శవాన్ని వేసి, తాడుతో మూట కట్టి, కారు వెనుక డిక్కీలో వేశారు. నవీన్, వంశీలు బంటి శవాన్ని పాత సూర్యాపేట లో బంధువుల ఇంటిలో ఉన్న తమ నాయనమ్మ బుచ్చమ్మ కు చూయించారు.అక్కడి నుంచి నల్గొండలో ఉన్న తన ఫ్రెండ్ సాయి చరణ్ వద్దకు వెళ్ళి శవాన్ని చూపెట్టేందుకు కారులో వెళ్లారు. చరణ్ ను కారు వద్దకు తీసుకొని వచ్చి బంటి శవము మూటను చూపించారు. వెంటనే చరణ్ భయంతో కారు దిగి వెళ్ళినాడు. అక్కడి నుండి వారు కారులో తిరిగి సూర్యాపేటకు వెళ్లే దారిలో పాత సూర్యాపేటకు వెళ్ళి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మను, వంశిని లేపారు. బంటి స్కూటటర్ వంశీ తీసుకొని కారు వెనుక నుండి రాగా మళ్ళీ పిల్లలమర్రి గ్రామ శివారులో గల చెర్వు కట్ట చివరలో మూసి కెనాల్ ప్రక్కన బంటి మృతదేహాని పడేశారు.అనంతరం వారు అక్కడి నుండి పాత సూర్యాపేటకు వెళ్ళి అక్కడ కోట్ల బుచ్చమ్మ ఉన్న వారి బందువు ఇంట్లో ముగ్గురు పడుకున్నారు. తరువాత అక్కడి నుండి కారులో మహేష్, నవిన్, వంశీలు హైద్రాబాద్ కు వెళ్ళి అక్కడ ఉండి 28 వ తేది రాత్రి పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి రావడం జరిగింది. సమాచారం అందుకొని బుధవారం ఉదయము పోలీస్ లు వారిని అరెస్టు చేశారు. వీరి నుండి హత్యకు ఉపయోగించిన ఎర్టీగా కారు, ఒక కత్తి, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై ఎస్సి,ఎస్టీ యట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. నింధితుల గత నేర చరిత్ర ఉంది.ఇందులో కోట్ల నవీన్ సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో నాలుగు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు.అదేవిధంగా బైరు మహేశ్ టౌన్ పిఎస్ పరిధిలో తొమ్మిది పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు.అదేవిధంగా టౌన్ పి.యస్ యందు రౌడీ షీట్ వుంది. కోట్ల సైదులు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయి గా ఉన్నాడు.కోట్ల వంశి సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో మూడు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నాడు.కోట్ల బుచ్చమ్మ కు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో రెండు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నది.నువ్వుల సాయిచరణ్ నల్లగొండ %××% టౌన్ పిఎస్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయి గా ఉన్నాడు.ఇక హత్యకు గురైన కృష్ణ పై కూడా 3 కేసులు ఉన్నాయి.

కులాంతర వివాహం నేపథ్యంలో ఇరు కుటుంభాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని యస్పీ తెలిపారు. అమ్మాయి తరుపు కుటుంబ సబ్యులు మనసులో పెట్టుకుని ప్లాన్ ప్రకారం హత్యచేశారని పేర్కొన్నారు. సోదరులైన కోట్ల నవీన్, వంశీ లు స్నేహితుడైన బైరు మహేష్ తో కలిసి హత్య కు పాల్పడ్డారని చెప్పారు. అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, తండ్రి సైదులు, నాయనమ్మ బుచ్చమ్మ, స్నేహితుడైన మహేష్, సాయి చరణ్ లను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. హత్యలో ఇంకా ఎవరైనా ఉంటే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఇలాంటి వాటికి ఎవ్వరూ పాల్పడవద్దని ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాల చేసుకుంటే పోలీసు వద్దకు రావాలని సూచించారు.ఇబ్బంది పెట్టె వారు ఉంటే పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యల వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్పి అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ రవి,సిఐ రాజశేఖర్, యసై బాలు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

## వందో రాకెట్ ప్రయోగం విజయవంతం

## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15

## హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

**తిరుపతి:** ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది



వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉఃక్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి
చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

# నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్కు శ్రీకారం

**వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటులోకి పౌరసేవలు**
**ప్రభుత్వ సమాచారంతో పాటు, ప్రజల వినతులకు అవకాశం**
**పౌరసేవలపై అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి:** దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెర్గి÷డ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు . భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ది గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.